# అకస్మాత్తుగా మండల కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



జనవాహిని న్యూస్ (ప్రతినిధి) మే 16 :- మహబూబ్నగర్ జిల్లా లోని నూతనంగాఏర్పడినమహమ్మదాబాద్ మండలాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ మోహన రావువారు మండల పరిధిలో ఎటువంటి సమస్యలు ఉండరాదని ముఖ్యంగా ధరణిపై ప్రత్యేకంగా దృష్టి ఉంచి మండల పరిధిలోని ప్రతి ఒక్క పని (కళ్యాణ లక్ష్మి )(రైతు బీమా) లాంటివి కూడా పెండింగ్ ఉండరాదని సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాల ప్రజలకు అందుబాటులో ఉండాలి రెవెన్యూ పరంగా మరి ఏ విధంగా అయినా సరే ఎవరికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రస్తుత సిబ్బంది అందుబాటులో ఉండాలని మండల అధికారులను ఉద్దేశించి మాట్లాడారు.

# రత్నపూర్ లో ఘనంగా ఎల్లమ్మ ఉత్సవాలు ప్రారంభం



పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం లో గురువారం ఘనంగా రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పోషమ్మ దేవాలయల వద్దకు బోనాలతో ఊరేగింపుగా వెళ్ళారు. డప్పుల కోలాహలం మధ్య దేవాలయాల వద్దకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ముక్కెర ఓదెలు, దేవాలయం చైర్మన్ ముక్కెర జంగేటి కుమార్, కెక్కర్ల శ్రీనివాస్, దాసరి రామన్న, మోత్కూరి శ్రీనివాస్, ముక్కెర సతీష్, కెక్కర్ల సమ్మయ్య, కెక్కర్ల రమేష్, ముక్కెర సత్తయ్య, ముక్కెర చిన్నా, కెక్కర్ల రాకేష్, పబ్బ మొగిలి, నగునూరి సతీష్ పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- సెంటనరీ కాలనీ అంగడి బజార్ లో ప్రతి బుధవారం రోజున చిరువర్తకులకు మరియు ప్రజలకు శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఎస్ఎంఎస్ పి ఓ నూక రమేష్ సహకారంతో ప్రస్తుత ఉన్న ఎండ తీవ్రతల వల్ల వర్తకులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి తమ వంతుగా సహాయ పడాలనే ఉద్దేశంతో విజయవంతంగా ఐదవ వారం మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొడ్డు వినయ్, గంధి శ్రీనివాస్, మేకల మారుతి యాదవ్,వెంకటేష్, సమ్మయ్య,రహీం పాల్గొన్నారు.

# త్వరలో స్థానిక మండల ఎన్నికల నోటిఫికేషన్.




- జడ్పీటీసీ, తర్వాత సర్పంచ్ ఎన్నికలు
- వర్గ పోరు లేకుండా కాంగ్రెస్ సర్కారు ఎన్నికల వ్యూహం
- ఉమ్మడి జిల్లాలో 1,740 జీపీలు, 72 మండలాలు

జనవాహిని న్యూస్ ( ప్రతినిధి) మే 16 :- పార్లమెంట్ఎన్నికల పోలింగ్ ముగియడంతో ఇక అందరి దృష్టి స్థానిక సమరంపై పడింది. జూన్లో ఎంపీ ఎన్నికల ఫలితాలు వచ్చాక స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎన్నికల మెటీరియల్, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,740 గ్రామ పంచాయతీలు, 72 మండలాలు ఉన్నాయి. ఇప్పుడున్న రిజర్వేషన్ల ప్రకారంగానే ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. కొత్త చట్టం ప్రకారం రెండు టర్ముల వరకు ఒకటే రిజర్వేషన్లు ఖరారు చేశారు. మొదటి టర్మ్ కు సంబంధించి ఫిబ్రవరిలో పంచాయతీల పాలన ముగియగా, జూలైలో జిల్లా పరిషత్ల పాలకవర్గాల పదవీ కాలం ముగుస్తుంది. కాబట్టి జూన్లో ఎన్నికల నోటిఫికేషన్ రానుంది.పంచాయతీ వార్డులు మొదలు జడ్పీ చైర్మన్ స్థానం వరకు ఇప్పుడున్న రిజర్వేషన్లే యథావిధిగాకొనసాగనున్నాయి. అయితే, అసెంబ్లీ ఎన్నికల టైంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా కొన్ని మండలాలు ప్రకటించింది. వీటి విషయంలో కాంగ్రెస్ సర్కార్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఇవి మినహా ఇతర స్థానాల రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు ఉండదు. డైరెక్ట్గా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి, వారం, పదిరోజుల్లో ఎన్నికల ప్రచారం, నామినేషన్ల ప్రక్రియ ముగించాలని భావిస్తోంది.ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించి, కొద్ది రోజుల తేడాతో సర్పంచ్ఎన్నికలు నిర్వహిస్తే రాజకీయంగా ఎలాంటి సమస్యలు ఉండవని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని అధికారులు చెబుతున్నారు. దీని వల్ల మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడమే కాకుండా వలసొచ్చిన నేతలతో వర్గపోరు తలెత్తకుండా ఉంటుందని జిల్లా మంత్రులు అభిప్రాయపడుతున్నారు. కష్టపడ్డ నేతలకే లోకల్బాడీ ఎన్నికల్లో ప్రియార్టీ ఇచ్చేందుకు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఇప్పటికే బంపర్ఆఫర్ ప్రకటించారు.ఎంపీ ఎన్నికల్లో మెజార్టీ సాధించి పెట్టిన స్థానిక లీడర్లకే ప్రాధాన్యత ఇస్తామన్నారు. పైగా వాళ్ల ఎన్నికల ఖర్చు కూడా తానే భరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఎంపీ ఎన్నికల్లో జడ్పీ చైర్మన్, జడ్పీటీసీ, సర్పంచ్ పదవులపై ఆశలు పెట్టుకున్న వారంతా ఎంపీ ఎన్నికల్లో కష్టపడ్డారు. పక్కాగా ఎన్నికల ప్లాన్ ఎంపీ ఎన్నికల్లో డబుల్ డిజిట్ స్థానాలు కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది. అదే జోష్తో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే మళ్లీ ఐదేళ్ల వరకు ఎన్నికలు ఉండవని భావిస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి మున్సిపాలిటీ, సహకార సంఘాల ఎన్నికలు కూడా పూర్తవుతాయి. అంతకంటే ముందే జరిగే గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్ ఎన్నికలను కాంగ్రెస్ పక్కాగా ప్లాన్ చేస్తోంది.అసెంబ్లీ, పార్లమెంట్ఎన్నికల టైంలో బీఆర్ఎస్ నుంచి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్లో చేరారు. వీళ్లలో చాలా మంది పాత కాంగ్రెస్ లీడర్లతోపాటు కొత్తగా బీఆర్ఎస్ నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులూ ఉన్నారు. వలసనేతలు, కరుడుగట్టిన కాంగ్రెస్ లీడర్ల మధ్య స్థానిక ఎన్నికల్లో విభేదాలు తలెత్తకుండా ఇప్పటినుంచే జాగ్రత్త పడుతున్నారు. పంచాయతీ, జడ్పీ ఎన్నికలకు కలిపి ఒకటే సారి ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తే ప్రత్యర్థులకు ఛాన్స్ ఉండదని, పైగా లోకల్బాడీలను హస్తగతం చేసుకునేందుకు మార్గం సులువుగా ఉంటుందని కాంగ్రెస్ భావిస్తోంది.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతాంగం వ్యతిరేకత



జనవాహిని న్యూస్ (ప్రతినిధి) మే 16 :- మహబూబ్నగర్ జిల్లాలోని తెలంగాణ చౌరస్తా యందు రైతులు నిరసన తెలుపుతూ భారత రాష్ట్ర సమితి నాయకులు ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ చైర్మన్ వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు శివరాజ్, మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, హన్వాడ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు నరేందర్, గణేష్, గిరిధర్ రెడ్డి, అహ్మదుద్దిన్,రాజేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నవకాంత్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జంబులయ్య, కొండ లక్ష్మయ్య, గోపాల్ యాదవ్, చెన్నయ్య, లావణ్య, గాయత్రి ఇట్టి కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రైతంగానికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి మోసపూరితమైన మాటలను నమ్మరాదని సభాముఖంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు ఒక మాట.. వచ్చినా తరువాత ఒక మాట మాట్లాడుతున్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం మాట తప్పింది ఎన్నికల ముందు ప్రతి కింటాల్ కి రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని చెప్పడం రైతులని మోసం చేయడమేనని అన్నారు.సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వంచించిందన్నారు.రైతులకి కరెంటు సరిగ్గా ఇవ్వక.. సాగునీరు లేక పంటలు ఎండినయ్.. అంతో ఇంతో చేతికి వచ్చిన పంట కూడా కొనుగోలు చేయడం లేదు. గతంలో కల్లాల వద్దకి పోయి పంట కొనుగోలు చేసే వాళ్ళం..ఇవ్వాళ రైతులు మార్కెట్ కి ధాన్యం తీసుకువచ్చినా కొనుగోలు చేయడం లేదు.పండించిన పంట కొనుగోలు చేయనందుకు వర్షానికి పంట తడిసి మొలకలు వస్తున్నాయి.ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినహామీ నిలబెట్టుకోవాలి.రైతులకి న్యాయం చేసేవరకు రైతుల పక్షాన పోరాటం చేస్తా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే చాలా ధర్నాలు చేయడం జరుగుతుందని సభాముఖంగా తెలియజేశారు.

# కార్మిక శాఖకు మంత్రిని వెల్ఫేర్ బోర్డుకు చైర్మన్ ను నియమించాలి



పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడిచిన కూడా ఇప్పటివరకు కార్మిక శాఖ మంత్రి ని కేటాయించలేదని వెంటనే ఆ శాఖకు మంత్రిని నియమించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండలం భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో బుధవారం స్వామి మాట్లాడుతూ కార్మిక శాఖకు మంత్రి నీ వెల్ఫేబోడుకు చైర్మన్ ను నియమించి గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను, కార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలన్నారు. లేబర్ ఇన్సూరెన్స్ కార్డుకు ఆధార్ తో బయోమెట్రిక్ అనుసంధానం చేయడంతో పాత కార్డు లో పేర్లలో తప్పుడు దొర్లకంతో కార్మికులు కార్డు రెన్యువల్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ , సురేష్, ఎస్ కే షరీఫ్, సంపత్ , సంతోష్, రాయమల్లు సంతోష్ రాములుహాపాల్గొన్నారు.